POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి
2

సంచిక
23

వార్షిక చందా
300/-రూ॥

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly
BADAR
Qadian
Telugu

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

08 జూన్ 2017, 12 రమజాన్ 1438 హి.ఖ, 08 ఏహసాన్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

ఒకవేళ మీరు అల్లాహ్‌ను సహాయం వేడుకొననిచో, అతని నుండి శక్తిని ఆశించనిచో మీరు ఎన్నడు విజయమును సాధించలేరు. చివరికి ఎంతో దుర్భరముగా అంతమొందెదరు. మీ హువ్వాలన్నింటికి అల్లాహ్‌యే మూల స్థంభమనే విషయము తెలుసుకొనుటకు అల్లాహ్ తాలా మీ కన్నులను తెరుచుగాకా!. ఒకవేళ మూల స్థంభం కూలిపోయినచో మీ ఇంటి కప్పు దూలములు స్థిరముగా యుండగలవా?. లేదు. ఒక్కసారిగా పై కప్పు అంతయు కుప్పకూలిపోవును. ఫలితముగా ఎన్నో ప్రాణాలు కూడ పోవచ్చును.

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

మీరు సత్యవాధులని ఎప్పుడు గుర్తించబడుదురనగా, ప్రతి కార్యములో, ప్రతి కష్టములో మీరు ఏదేని హువ్యంను రచించక ముందు ద్వారములను మూసివేసి అల్లాహ్ సన్నిధిలో నాకు ఈ కష్టము వచ్చినదని మోకరిల్లుచూ, నీ అనుగ్రహముతో నా ఈ కష్టమును దూరం చేయమని ప్రాధేయపడినప్పుడు. అప్పుడే సత్యదైవ దూత మీకు సహాయం నందించును. మీ కోసం గోప్యమైన ఒక మార్గము తెరవబడును. కావున మీ ప్రాణాలపై కరుణించ జేసుకొనుము. అంతేగాకా అల్లాహ్ తాలా నుండి పూర్తిగా దూరమైపోయి, కేవలం సాధన సామాగ్రిపైనే ఆధారపడి, చివరికి శక్తిని అడగడానికి కూడ తన నోటి నుండి **ఇన్షా అల్లాహ్** అని పలుకని వ్యక్తిని అనుసరించకుము. మీ హువ్వాలన్నింటికి అల్లాహ్‌యే మూల స్థంభమనే విషయము తెలుసుకొనుటకు అల్లాహ్ తాలా మీ కన్నులను తెరుచుగాకా!. ఒకవేళ మూల స్థంభం కూలిపోయినచో మీ ఇంటి కప్పు దూలములు స్థిరముగా యుండగలవా?. లేదు. ఒక్కసారిగా పై కప్పు అంతయు కుప్పకూలిపోవును. ఫలితముగా ఎన్నో ప్రాణాలు కూడ పోవచ్చును. అదే విధముగా మీ హువ్వాలన్ని దేవుని సహకారము లేకుండానే ఫలించవు. ఒకవేళ మీరు అల్లాహ్‌ను సహాయం వేడుకొననిచో, అతని నుండి శక్తిని ఆశించనిచో మీరు ఎన్నడు విజయమును సాధించలేరు. చివరికి ఎంతో దుర్భరముగా అంతమొందెదరు. ఇతర జాతులు ఎందుకు సాఫల్యమును పొందుచున్నావని నీవు ఆలోచించకుము. వాస్తవానికి ఆయా జాతులకు మీ సంపూర్ణుడైన, శక్తివంతుడైన అల్లాహ్‌ను గూర్చి ఏ మాత్రం తెలియదు. అందుకు సమాధానం ఏమిటనగా: ఆయా జాతుల వారు దేవున్ని విడిచిపెట్టడం వలనే ఈ ప్రపంచములో పోటీపడడం జరుగుతుంది. కొన్ని సార్లు దేవుడు ఏ విధముగా పరీక్షించుననగా, తనను వదిలివేసి కేవలం ప్రాపంచిక సుఖాలకు, భోగభాగ్యాలకు ప్రాముఖ్యతను నిస్తూ, ప్రాపంచిక భోగభాగ్యాల అన్వేషణలో నిమగ్నుడగు వారిపై ప్రాపంచిక భోగభాగ్యపు ద్వారాలను తెరచును. ఫలితముగా వారు ధార్మిక పరముగా నగ్నులై, నిస్సహాయులై యుందురు. చివరికి వారు ప్రాపంచిక ఆలోచనలతోనే మరణించెదరు, నరకాగ్నికి ఆహుతి అగుదురు. కొన్ని సార్లు ఏ విధముగా పరీక్షించుననగా, ప్రాపంచికముగా కూడ వారు అపజేయులై యుందురు. కాని చివరికి వారి అంతిమ పరీక్ష కూడ మొదటి వారి వలే కఠినముగా యుండును. వీరు గర్వితులు, మొత్తానికి ఈ ఇరు వర్గీయులు **మగ్జూబి అలైహిం** కోవకు చెందిన వారగుదురు. స్వచ్ఛమైన ఆనందానికి మూల చెలిమ అల్లాహ్ తాలాయే. అట్టి సజీవ, సుస్థిర ఆరాధ్య దైవంను గూర్చి అజ్ఞానం, నిర్లక్ష్యం గల వీరు అతని నుండి ముఖము త్రిప్పుచున్నచో వారికి స్వచ్ఛమైన ఆనందము ఎక్కడి నుండి లభించును. ఈ రహస్యంను గ్రహించిన వారు ఎంతటి అదృష్టవంతులు. ఈ రహస్యంను గ్రహించని వారు ఎంతటి దురదృష్టవంతులు. అదే విధముగా మీరు ప్రాపంచిక తత్వవేత్తలను అనుసరించకుము. వారిని గౌరవప్రధమైన దృష్టితో చూడకుము. వీరందరు మూర్ఖులు. అల్లాహ్ తాలా తన పవిత్రమైన గ్రంథము ద్వారా తెలిపినదే స్వచ్ఛమైన తత్వజ్ఞానం. ఈ ప్రాపంచిక తత్వజ్ఞానంకు ప్రీతి పాత్రులైన వారు నాశనమైపోవుదురు. స్వచ్ఛమైన బోధనలను, తత్వజ్ఞానంను దేవుని గ్రంథములో అన్వేషించిన వారు తప్పక విజేయులగుదురు. మూర్ఖపు మార్గాలను ఎందుకు ఎంచుకొంటారు?. అల్లాహ్‌కు తెలియని విషయాలను మీరు అతనికి నేర్పించెదరా?. మీకు మార్గాము చూపుదురని మీరు గ్రుడ్డివారి వెనుక పరుగిడుచున్నారా?. ఓ మూర్ఖులారా! వారే గ్రుడ్డివారు, వారు మీకు ఎలా మార్గమును చూపెదరు?. వాస్తవానికి స్వచ్ఛమైన తత్వజ్ఞానం మీతో వాగ్దానం చేసినట్లుగా పరిశుద్ధ ఆత్మ ద్వార లభించును. మీరు ఆ పరిశుద్ధ ఆత్మ మాధ్యము ద్వారనే పవిత్ర జ్ఞానంను పొందగలరు. వారి వరకు ఇతరుల సంప్రదింపులు ఉండవు. ఒకవేళ స్వచ్ఛమైన హృదయంతో ప్రార్థించినచో మీరు తప్పక పొందెదరు. అప్పుడు ఈ విజ్ఞానమే హృదయాలకు నూతనొత్తెజమును చేకూర్చుతు ఒక జీవితమును ప్రసాధించునని, విశ్వాసపు ప్రామాణికము వరకు చేర్చునని తెలుసుకుందురు. మృత మాంసమును భుజించు వారు మీకోసం పరిశుద్ధ భోజనమును ఎక్కడి నుండి తీసుకవచ్చెదరు?. స్వయముగా గ్రుడ్డివారైన కూడ వారు మీకు ఏ విధముగా మార్గమును చూపెదరు?. అన్ని రకాల పవిత్రమైన వివేకములన్నియు ఆకాశం నుండే లభించును. అలాంటప్పుడు భూమండలపు వాసుల వద్ద ఏమి అన్వేషించుచున్నారు?. ఎవరి ఆత్మలు ఆకాశం వైపు పయణించునో వారికే వివేకములు లభించును. ఎవరికైతే సంతృప్తి లభించలేదో వారు ఎలా ఇతరులను సంతృప్తి పర్చగలరు. అందుకే ముందుగా హృదయ పరిశుద్ధత ముఖ్యము. స్వచ్ఛత, స్వాభిమానం అవసరము. ఆ తరువాతయే మీకు అన్ని లభించును.

(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 23-24)

## 123 వ జల్సా సాలాన ఖాదియాన్

సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ **123 వ జల్సా సాలాన ఖాదియాన్** కొరకు **29,30,31 డిసెంబర్ 2017 (శుక్ర, శని, ఆది వారాలు)** తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు ఈ శుభకరమయిన సమావేశములో పాల్గొనుటకు ప్రయత్నించవలెను, మనందరికి అల్లాహ్ ఈ ధర్మ సమావేశము నుండి లాభము ఘుడించుటకు భాగ్యము కల్గించుగాక ! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు కూడ ప్రార్ధనలు చేయుము, జజాకుముల్లాహ్ తాలా వ అహ్సనల్ జజా.

**(నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ , ఖాదియాన్)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-**

**నిఖా (వివాహం) కోసం సంరక్షకుని అనుమతి అనివార్యము.**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఏప్రిల్ 8, 2016 నాటి తమ జుమఅ ప్రసంగంలో ఈ విధముగా తెల్పిరి:

“ పెళ్లి చూపులు, వివాహ సమయంలో అమ్మాయిలు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పెళ్లి కూతురి అభిష్టమును పరిగణలోకి తీసుకోవలెనని ఆదేశించి వారి హక్కును స్థిరపర్చినను, వివాహ సంబంధ విషయంలో పెళ్లి కూతురి అభిష్టమును పరిగణలోకి తీసుకున్నా కూడ సంరక్షకుని అనుమతి లేనిదే వివాహం జరిపించకూడదనే నిబంధనను ఇస్లాం ధర్మము కల్గియున్నది.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు ఇట్లు ఉపదేశించిరి: అల్లాహ్ తాలాయే మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అవతరింపజేసెను, కావున వారు నిజానికి అల్లాహ్ వైపు నుండే వచ్చినారని మనము విశ్వసించినప్పుడు మన ధర్మ శాస్త్రము (అనగా ఇస్లాం ధర్మ శాస్త్రము) ప్రకారం కొన్ని అనివార్య కారణాల దృష్ట్యా స్వయముగా ధర్మ శాస్త్రము కల్పించిన సౌకర్యాలను మినహాయించి, సంరక్షకుని అనుమతి లేకుండా వివాహం జరిపించకూడదు. ఒకవేళ ఎవరైనా అలా జరిపించినను అది న్యాయ సమ్మతమైనదిగా పరిగణించబడదు. దానిని అసంపూర్ణమైనదిగా పేర్కొనబడును. కావున ఇలాంటి వివాహములు చేసుకునే వారికి ఈ విషయాన్ని తెలియజేయడం మన బాధ్యత, అయినా కూడ ఒకవేళ వారు శ్రద్ధ చూపని యెడల అట్టి వారితో దూరం ఉండడం ఉత్తమం.

ఇలాంటి కొన్ని సంఘటనలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో కూడ చోటు చేసుకున్నవి. ఒక యువతి ఒక వ్యక్తితో వివాహం చేసుకొనుటకు సముఖత చూపగా, ఆ యువతి తండ్రి ఈ వివాహంను తిరస్కరించెను. అందుకు ఆ యువతి, యువకుడు ఇద్దరు ఖాదియాన్‌కు సమీపంలో గల ఒక గ్రామం నంగల్‌కు వెళ్లి ఒక మౌల్వీతో తమ వివాహంను జరిపించుకొనిరి. ఆ తరువాత వారు తమ వివాహం జరిగినదని ప్రచారం చేసుకుంటూ మరల ఖాదియాన్‌కు వచ్చిరి. ఈ విషయం తెలుసుకున్న హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారివురిని ఖాదియాన్ నుండి బహిష్కరించిరి. అంతేగాకా కేవలం పెళ్లి కూతురి అభిష్టమును పరిగణంలోకి తీసుకొని, ఆ యువతి సంరక్షకుని అనుమతి లేకుండా వివాహం జరిపించడం ధర్మ శాస్త్ర విరుద్ధమైన చర్య అని కూడ వారు (అ) హితోపదేశం చేసిరి. ఆ వివాహంలో ఆ యువతి సముఖతను చూపుతూ, ఆ యువకుడినే వివాహం చేసుకుందునని తెల్పి చెప్పినను, సంరక్షకుని అనుమతి లేకుండా వివాహం చేసుకున్నందున వారిద్దరిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖాదియాన్ నుండి బహిష్కరించిరి. కావున ఈ వివాహం కూడ ( అదే విధమైన వివాహం ఒకటి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) గారి కాలంలో జరిగినందున వారు కూడ ఈ విధముగానే హెచ్చరించిరి.) ధర్మ సమ్మతమైనది కాదు. ఈ విషయమునే నేను ఆ మహిళతో కూడ ( వదువు అభిష్టము మేరకే నా కుమారుడు వివాహం చేసుకున్నాడు, ఇందులో తప్పు ఏమి ఉన్నదని వరుడి తల్లి ప్రశ్నించగా, హుజూర్ (ర) గారు వరుడి తల్లికి పై విధముగా సమాధానం తెల్పిరి) తెల్పినాను. వారు (ర) మరల ఇట్లు తెల్పిరి: చూడు నీ కుమారుడికి మంచి సంబంధము దొరికినదనే ఉద్దేశముతో వదువు సముఖత తెల్పిన తరువాత సంరక్షకుని అనుమతి తీసుకోవలసిన అవసరం ఎందుకు అని నీవు మాట్లాడుచున్నావు, నీకు కూడ కుమార్తెలు గలరు, వారి వివాహం అయి ఉండవచ్చును, కాని వారికి కూడ కుమార్తెలు ఉన్నారు కదా!, ఒకవేళ వారిలో ఎవరైనా ఇలాగే బయటి వ్యక్తిని తమ ఇష్టాను సారంగా వివాహం చేసుకున్నచో అట్టి వివాహంను నీవు స్వీకరించెదవా? అని హుజూర్ (ర) గారు ప్రశ్నించిరి.” (సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి,18 పుట 175-176).

కావున నేను ఈ విషయమును గూర్చి ముందే తెల్పినాను. ధర్మ సమ్మతమైన కారణాలు లేకుండా కేవలం తమ పేరు ప్రతిష్టల కోసం తల్లి దండ్రులు కఠినత్వమును ప్రదర్శించి బలవంతపు వివాహములు చేయకుము, లేదా మాట వినడం లేదని వారిని హత మార్చే స్థాయికి దిగజారకుము. అదే విధముగా యువతులు కూడ స్వయంగా ఇంట్లో నుండి పారిపోయి, కోర్టులలో, లేదా ఎవరేని మౌల్వీలతో వివాహం జరుపించుకునే హక్కును కూడా ఇస్లాం ధర్మము, యువతులకు ఇవ్వలేదని గుర్తుంచుకోగలరు. ఒకవేళ పరిస్థితుల దృష్ట్యా ఏదేని అనివార్య కారణములు ఎదురైనచో యువతులు ఆ సమస్యను వర్తమాన ఖలీఫాకు తెలుపవచ్చును. వాటి కనుగుణముగా నిర్ణయం తీసుకోబడును. కావున యువతీ, యువకులు ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిస్తూ, ఆ విధానాలను అనుసరించినచో అల్లాహ్ తాలా అనుగ్రహం కూడ వారికి లభించును.

కావున హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఆదేశములను శిరసా వహించుతూ తమ పిల్లల భవిష్యత్తును తీర్చి దిద్దుకొందురని ఆశిస్తూ.....

**(సేకరణ: బదర్ వార పత్రిక 28 ఏప్రిల్ 2016, పుట 5)**

☆☆☆☆☆

**మూడవ ప్రపంచ యుద్ధ దుష్పరిమాణాల నుండి రక్షణ కొరకు హోమియోపతి వైద్య చిట్కా.**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కరుణను చూపుతూ మూడవ ప్రపంచ యుద్ధ దుష్పరిమాణాల నుండి రక్షణ కల్పించడం కొరకు ఈ క్రింది హోమియోపతి వైద్య విదానాన్ని అనుసరించవలెనని సూచించిరి. మరియు అల్లాహ్ తాలా ప్రతి ఒక్కరిని సురక్షితముగా ఉంచునుగాకా! (ఆమీన్) అని దుఆ కూడ చేసిరి.

<u>అల్లాహ్‌యే స్వస్థత నిచ్చుగాకా!</u>

పెద్ద వయస్సు వారికి:

(1) Carcinosin CM (2) Radium Brom CM

10 నుండి 15 సంవత్సరాల బాలబాలికలకు:

(1) Carcinosin 1000 (2) Radium Brom 1000

10 సంవత్సరాల కన్న చిన్న వయస్సు వారికి:

(1) Carcinosin 200 (2) Radium Brom 200

మొదటి వారం 1వ నెం॥ మందును, రెండవ వారం 2వ నెం॥ మందును, మూడవ వారం 1వ నెం॥ మందును, నాలుగవ వారం 2వ నెం॥ మందును ఈ విధముగా 6 నుండి 8 వారాల వరకు చిన్నలు, పెద్దలు వారికి సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడవలెను.

(హఫీజ్ అహ్మద్ భట్టి, లండన్. హోమియో డిస్పెన్సరి ఇంచార్జ్)

(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 12 మే 2017, కృతజ్ఞతతో)

**విశ్వాసమును అంగీకరించుచు సత్కార్యమును పొందుటకు దుఆ**

رَبَّنَاۤ اٰمَنَّا فَاكْتُبْنَا مَعَ الشّٰهِدِيْنَ ﴿۸۴﴾ وَمَا لَنَا لَا نُؤْمِنُ بِاللّٰهِ وَمَا جَآءَنَا
مِنَ الْحَقِّ ۙ وَنَطْمَعُ اَنْ يُّدْخِلَنَا رَبُّنَا مَعَ الْقَوْمِ الصّٰلِحِيْنَ ﴿۸۵﴾

“ఓ మా పోషకుడా! మేము విశ్వసించితిమి, కనుక మమ్ము సాక్ష్యమిచ్చువారిలో వ్రాసుకొనుము. మేము అల్లాహ్‌ను మా వద్దకు వచ్చిన సత్యమును విశ్వసించక యుండుటకు మాకేమయ్యెను. మా పోషకుడు మమ్ములను సన్మార్గముల వర్గములో చేర్చునని మేము ఆశింతుము. (అల్ మాయిదహ్:84,85)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబికులు: హైద్రాబాదాద్

# జుమా ప్రసంగము

ఈ ప్రపంచ బాహ్య జీవితము, దీని సౌలభ్యములు, దీని సుఖములు, దీని ధన సామాగ్రి అంతయు తాత్కాలికము, వీటి స్థాయి ఆటల పాటలు, ఆనంద వస్తువుల కంటే అధికము కాదని అల్లాహ్ తఆలా అనేక చోట్ల ఇటువైపు దృష్టి కలిగించడమే కాక హెచ్చరించాడు. అల్లాహ్ తఆలాను మరచిన, తన జీవిత ఉద్దేశమను విస్మరించిన వ్యక్తి ఈ విషయములకు అకర్షితుడు కావచ్చును.

కొందరి సత్కార్యములు ఏ విధముగా నుండుననగా, వాటి ఫలితముగా అల్లాహు తాలా యొక్క కరుణామయమైన దుప్పటి వారి పాపములను కప్పిపుచ్చును, వారిని క్షమించి వేయును. అల్లాహ్‌తాలా కరుణా చాలా అనంతమైనది. దాని వలనే కొందరు వారి సత్కార్యముల వలన అల్లాహ్ ప్రీతిని, అతని అనుగ్రహమును పొందువారగుదురు. కాని గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మీరు ఈ జీవితమునే సర్వస్వముగా భావించకూడదు, మరణించిన తరువాతనే అసలు జీవితమని గుర్తుంచుకొమ్మని అల్లాహ్ సూచించెను. కనుక అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు, మంచి ఫలితము కొరకు అల్లాహ్ తఆలాతో సంబంధము, అతని ఆదేశములను పాటించుట అనివార్యము.

అల్లాహ్ వైపు నుండి వచ్చేవారు ప్రపంచమును వీడుతారు. అనగా ప్రపంచమును తమ ఉద్దేశము, లక్ష్యముగా చేసుకోరు. ప్రపంచము వారి సేవకురాలు, దాసి అగును. మరల ఇట్లనిరి. కాని ఇందుకు విరుద్ధముగా ప్రపంచమును తమ ఉద్ధేశముగా చేసుకునే వారు ప్రపంచమును ఎంత వరకు పొందినా తుదకు అవమానానికి గురవుతారు.

ఈ ప్రపంచము కర్మల గృహము. ఈ ప్రపంచ కర్మలే పరలోకములో ఫలితము లేదా శిక్షకు కారణమగును. ఈ ప్రపంచ జీవితము కేవలము ఆటల పాటలు, వాంఛల పూర్తికి సాధనము మాత్రమేనని, ఒకరిపై మరొకరు తమ సంపధ ద్వార, తమ సంతానం ద్వార గర్వమును ప్రదర్శించడం తప్ప మరేమి లేదని తెల్పిన అల్లాహ్ తాలా ఆదేశాన్ని గుర్తించినచో మనము ఎంతటి అదృష్టవంతులము. వాటికి గల ప్రాముఖ్యత ఏమిటి?. ఎండిపోయిన గడ్డి పరక కన్న ఎక్కువ ప్రాముఖ్యత వాటికి లేదు. అది ఎండిపోయి ఉండును. రవ్వ వలే మారును. గాలి ఆ రవ్వను ఎగరేసుకొని పోవును. ముఖ్యమైనది కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని పొందడం. అందుకే సత్కార్యములను ఆచరింపుము, ఫలితముగా అల్లాహ్ తాలా ప్రీతి మీకు లభించును అనే విషయమును ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు విడమర్చి తెల్పిరి.

ఈ ఉదాహరణలు అహ్మదీయుల విశ్వాసమును దృఢపరచడమే కాక తమ పరిస్థితుల వలన బయటకు వచ్చిన అహ్మదీయులకు, ఇతర దేశాలలో, అభివృద్ధి చెందుచున్న దేశాలలో స్థిరపడిన అహ్మదీయులకు మనము వలస వచ్చిన కూడ మనకు ఇంత సంవృద్ధిగా ధనము లభించినది కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహము వలనే అనే ఆలోచన కనువిప్పు కలిగించును. ఇవి కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం వలన లభించినచో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరిన శుభ పరినామము వలనే అయినచో ఈ విషయంలో మనము ఏనాడు గర్వమును ప్రదర్శించరాదు.

మనము ఎల్లప్పుడు అల్లాహ్ ప్రీతిని ఆశించు వారలము అగునట్లు, ఈ మోసపూరిత ప్రపంచము మనపై ఎన్నడు ఆధిపత్యం చేయకూడనట్లు, మనము ఈ ప్రపంచ నరకము నుండి కాపాడబడునట్లు అల్లాహ్ తాలా మనలను తీర్చి దిద్దుగాకా! అల్లాహ్ తాలా ప్రీతి, అతని అనుగ్రహం మనకు ఈ ప్రపంచములోను మరియు పరలోకములోను స్వర్గమును ప్రాప్తించును గాకా! (ఆమీన్).

**సయ్యిద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యిదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 05 మే 2017 (05 ఎహిసాన్ 1396 హి.షు) తేదీన ఫ్రాంక్ ఫాట్ , జర్మనిలో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَ رَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَ اِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

اِعْلَمُوْٓا اَنَّمَا الْحَيٰوةُ الدُّنْيَا لَعِبٌ وَّلَهْوٌ وَّزِيْنَةٌ وَّتَفَاخُرٌۢ بَيْنَكُمْ وَتَكَاثُرٌ فِي الْاَمْوَالِ وَالْاَوْلَادِ ؕ كَمَثَلِ غَيْثٍ اَعْجَبَ الْكُفَّارَ نَبَاتُهٗ ثُمَّ يَهِيْجُ فَتَرٰىهُ مُصْفَرًّا ثُمَّ يَكُوْنُ حُطَامًا ؕ وَفِي الْاٰخِرَةِ عَذَابٌ شَدِيْدٌ ۙ وَّمَغْفِرَةٌ مِّنَ اللّٰهِ وَرِضْوَانٌ ؕ وَمَا الْحَيٰوةُ الدُّنْيَآ اِلَّا مَتَاعُ الْغُرُوْرِ

అనువాధము: ఓ జనులారా! ప్రపంచ జీవితము కేవలము ఆటల పాటలు, వాంఛల పూర్తికి సాధనము మాత్రమేనని ఎరుగుము. అది ఉత్తమ ఉద్దేశము నుండి దూరము చేయును. అలంకరణ, పరస్పరము ఒకరితో నొకరు గర్వపడుట, ధనము, సంతానములో పోటీ పడుటకు ప్రయత్నించడమే. దాని ఉదాహరణ వర్షము వలన పండిన పంట వలే నున్నది. అది శీఘ్రగతిలో పెరిగి అవిశ్వాసులను సంతోషపెట్టును. తరువాత దానిని నీవు పసపుపచ్చగా అగునది చూచెదవు. తరువాత అది ముక్కలు ముక్కలుగా అయిపోవును. పరలోకములో కఠిన శిక్ష (విధించబడి) వున్నది. అల్లాహ్ వైపు నుండి క్షమాపణ, అనుగ్రహము కూడ. ప్రపంచ జీవితము కేవలము మోసపు ఒక తాత్కాలిక సాధనము మాత్రమే. ( హదీద్ :21)

ఈ ప్రపంచ బాహ్య జీవితము, దీని సౌలభ్యములు, దీని సుఖములు, దీని ధన సామాగ్రి అంతయు తాత్కాలికము, వీటి స్థాయి ఆటల పాటలు, ఆనంద వస్తువుల కంటే అధికము కాదని అల్లాహ్ తఆలా అనేక చోట్ల ఇటువైపు దృష్టి కలిగించడమే కాక హెచ్చరించాడు. అల్లాహ్ తఆలాను మరచిన, తన జీవిత ఉద్దేశమను విస్మరించిన వ్యక్తి ఈ విషయములకు అకర్షితుడు కావచ్చును. ఇవి ఇహలోక విషయములు. కాని గొప్ప ఉద్దేశములు కలిగి యున్న లేదా యుండవలసిన విశ్వాసి ఈ విషయముల కంటే ఉత్తముడైనందున గొప్పగా ఆలోచించును. అతి గొప్ప ఉద్దేశములను, అల్లాహ్ తఆలా సామీప్యము, అప్యాయతను అన్వేషించుటకు ప్రయత్నించును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము అవతరించిన ఈ కాలపు ఇమామ్, మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ జమాఅత్‌లో చేరి, వారి బైఅత్‌లో పాల్గొన్నామని ప్రకించుచున్న మన ఆలోచన నిశ్చయముగా ఎంతో గొప్పగా యుండవలెను. అహ్మదీయులమనబడు మనము స్వచ్ఛమైన అహ్మదీయుల మనబడుటకు తాత్కాలిక, ప్రాపంచిక కోరికలు, అభిరుచులను తమ లక్ష్యముగా చేసుకోకూడదు. నేడు లోకులు ఈ కోరికలకు బందీలైయున్నారు. అడుగడుగున షైతాన్ తన స్థావరాలను ఏర్పాటుచేసుకొని ప్రతి వ్యక్తిని తన వైపు ఆకర్షించుకొనుటకు ప్రయత్నించు చున్నది. దీని నుండి దూరముండుటకు మనము అన్ని విధాలా ప్రయత్నించవలెను. ప్రాపంచిక ధనమును పొందుట, ప్రాపంచిక కోరికల నుండి ప్రయోజనము పొందుట ఎన్నడు మన ఉద్దేశము కాకూడదు. ఎందుకనగా ఈ విషయముల ఫలితము మంచిగా లేవు. ఈ ప్రాపంచిక వస్తువుల ఉదాహరణ ఇచ్చుచు అల్లాహ్ తఆలా ఇట్లనెను. ఇవి కళకళ లాడే పంట వంటివి. కాని తుదకు ఎండిపోయి రవ్వ వలె అగును. తీవ్రమైన గాలులు దానిని ఎగురేసుకు పోవును. ఇదే విధముగా ప్రాపంచికుల

అంతిమమగును. వారి ధన సామాగ్రి పనికిరాదు, వారి సంతానము పనికిరాదు. కొందరు ఈ ప్రపంచములోనే తమ ధనము, సంతానమును కోల్పోతారు. ఎవరైనా ఒకరి బాహ్య ఫలితము ఈ ప్రపంచములో ఉజ్వలముగా కనిపించినా పరలోకములో వారి లెక్కలగును. వారు కేవలం ప్రాపంచిక ఆట పాటలలో మునిగినందున మరియు అల్లాహ్, అతని ధార్మిక భాగమును ఖాళిగా వదిలివేసినందున, వాటి వైపు తగిన శ్రద్ధ కనబర్చనందున వారిని చివరికి నరకాగ్నికి ఆహుతి చేయబడును. హాం కొందరి సత్కార్యములు ఏ విధముగా నుండుననగా, వాటి ఫలితముగా అల్లాహు తాలా యొక్క కరుణామయమైన దుప్పటి వారి పాపములను కప్పిపుచ్చును, వారిని క్షమించి వేయును. అల్లాహ్‌తాలా కరుణా చాలా అనంతమైనది. దాని వలనే కొందరు వారి సత్కార్యముల వలన అల్లాహ్ ప్రీతిని, అతని అనుగ్రహామును పొందువారగుదురు. కాని గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మీరు ఈ జీవితమునే సర్వస్వముగా భావించకూడదు, మరణించిన తరువాతనే అసలు జీవితమని గుర్తుంచుకొమ్మని అల్లాహ్ సూచించెను. కనుక అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు, మంచి ఫలితము కొరకు అల్లాహ్ తఆలాతో సంబంధము, అతని ఆదేశములను పాటించుట అనివార్యము. మానవుడు అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ప్రయత్నించినప్పుడు, అతను తెలిపిన మార్గమున నడిచినప్పుడు అతని ఫలితము మంచిగా అవడమేకాక అతనికి ఈ ప్రపంచము కూడ లభించును. దేవుడు సృష్టించిన ఈ ప్రాపంచిక సాధనాల నుండి ప్రయోజనం పొందకుమని అల్లాహ్ తాలా ఎక్కడ ఆదేశించలేదు. కాని అల్లాహ్ తాలా నీవు ఈ ప్రాపంచిక సాధనాలలో నీ ధార్మిక బాధ్యతలు గుర్తు రానంతగా, దేవుని హక్కులను నెరవేర్చాలనే కోరిక కలుగకుండా ఉండునంతగా నిమగ్నం కాకూడదని హెచ్చరించుచున్నాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. "అల్లాహ్ వైపు నుండి వచ్చేవారు ప్రపంచమును వీడుతారు. అనగా ప్రపంచమును తమ ఉద్దేశము, లక్ష్యముగా చేసుకోరు. ప్రపంచము వారి సేవకురాలు, దాసి అగును. మరల ఇట్లనిరి. కాని ఇందుకు విరుద్ధముగా ప్రపంచమును తమ ఉద్దేశముగా చేసుకునే వారు ప్రపంచమును ఎంత వరకు పొందినా తుదకు అవమానానికి గురవుతారు."

( మల్ఫూజాత్ సంపుటి 7, పుట 317, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

వారు తెలిపిన ఈ విషయము ఆ కాలమునకు చెందినది, పూర్వపు విషయము మాత్రమే కాదు. నేడు కూడ ఇలా జరుగుచున్నది. వాస్తవానికి ప్రాపంచిక ఆర్థిక వ్యవస్థ ఎంతో పటిష్టముగా నున్నదని ప్రచారం చేస్తుంటారు. పెద్ద పెద్ద బ్యాంక్‌లు కూడ గలవు. అయినా కూడా బ్యాంక్‌లను ఆధారము చేసుకొని వ్యాపారాలు చేసే పెద్ద పెద్ద వ్యాపారులు, ముదుపరులు తమ వ్యాపారాల నుండి లావాదేవీల నుండి నష్టమును పొందినారు. అంతేగాకా బ్యాంక్‌లు కూడ నష్టముతో నడవడంను మనము చూస్తుంటాము. ఫలితముగా కొన్ని బ్యాంక్‌లు తమ ఉధ్యోగస్తులను కుదించివేసినట్లు, మరి కొన్ని బ్యాంక్‌లు తమ ఉధ్యోగులను తొలిగించినట్లు, అనేక పట్టణాలలో తమ శాఖలను మూసివేసినట్లుగా, పెద్ద పెద్ద కంపెనీలు తమ ఉధ్యోగులను తీసివేసినట్లుగా వార్తలు రావడంను కూడ మనము ఈ మధ్య కాలంలో వింటునే, చూస్తునే ఉన్నాము. కొన్ని బ్యాంక్‌లు రుణాలు ఇచ్చి రుణగ్రస్థులను కోర్టులకు పిలుపించడం కూడ జరుగుతుంది. అక్కడ వ్యాపారులు తమ వ్యాపారాలు నష్టపోయినట్లు చూపించవలసి ఉంటుంది. తమను తాము రుణం చెల్లించలేని స్థితిలో ఉన్నట్లుగా చూపించుకోవలసి వస్తుంది. ఇటు బ్యాంక్‌లు రుణగ్రస్థుల ఆస్థులను జప్తు చేయడం జరుగుతుంది. చివరికి వారు ఒక్కొక్క పైసా కోసం తపన పడవలసి ఉంటుంది. 2008 సం॥లో ఏర్పడిన ఆర్థిక క్షీణత ప్రభావములు నేటి వరకు కొనసాగచున్నవి. పెద్ద పెద్ద వ్యాపారములు కుదేలైనవి. తుదకు ప్రభుత్వములు కూడ ప్రభావితమైనవి. మా ధనము ఎన్నడు అంతము కాదని తైలము విక్రయించే దేశములు భావించేవి. కాని అంతమైనవి. వారితో జరిగినదేమిటి. అక్కడ కూడ తమ ఖర్చులను ప్రభుత్వములు తగ్గించినవి. తమ ఉద్యోగులను తొలగించివలసి వచ్చెను. ముస్లిం దేశముల దురదృష్టమేమనగా అల్లాహ్ తఆలా వారికి నొసంగిన ధనమును, సంపధను అక్కడి రాజులు, పాలకులు, రాజకీయ నాయకులు అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించుచు అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు కారణము చేసుకునే బదులు తమ ఆడంబరములలో నాశనము చేయుచున్నారు. ఆ తైల ధనము, ఇతర ధనముతో మానవత్వాన్ని రక్షించి, బీద ముస్లిం దేశములు, ఇతర దేశములను తమ పాదములపై నిలబెట్టేందుకు ప్రయత్నించుచు, ఆకలితో ఆలమటించుచున్న తమ దేశ పౌరులను, బట్టలు లేని వారి నగ్నత్వమును అంతము చేయు వైపు దృష్టి సారించక తమ స్వంత నిక్షేపములను నింపుకొనుటలో నిమగ్నమైరి. ఇప్పటికి కూడ ఇదే స్థితి కొనసాగుచున్నది. తద్వారా ప్రపంచము ముందు కూడ అవమానానికి గురవుచున్నారు. కాని అర్థము చేసుకోవడం లేదు. తీవ్ర అవమానానికి గురి చేసే పరలోక శిక్ష నుండి అల్లాహ్ తఆలా హెచ్చరించినను పరలోక శిక్షతో భయపడడం లేదు.

మొత్తానికి ఇది ఎవరు తిరస్కరించలేని విషయం. ఈ ప్రాపంచికపు సంపద అది వ్యక్తులకు సంబంధించిన లేదా పెద్ద పెద్ద వ్యాపారస్తులు లేదా వ్యాపార సంస్థలకు చెందిన లేదా ప్రభుత్వములకు చెందినను, దాని పొరపాటు వినియోగము వలన అల్లాహ్ తఆలా శిక్షకు గురికావచ్చును. ఈ ప్రపంచములో లేదా పరలోకములో రెండు చోట్ల అతడు శిక్షించివచ్చును. ఒకవేళ ప్రజలు ఈ ప్రపంచములో కొద్దిగా ప్రయోజనం పొందదలచినచో పొందవచ్చును. కాని పరలోకములో శిక్ష మాత్రము తప్పక ఉండును.

చాలా భయపడవలసిన సమయమిది. ప్రతి వివేకి, అల్లాహ్ తఆలాను విశ్వసించే నిజమైన ముస్లిం ప్రత్యేకంగా గుర్తుంచుకోవలెను. బాహ్య రూపంలోనే కాక ప్రార్థనలు, అల్లాహ్ తఆలా ఆదేశములను నమ్ముటకు ఒక వ్యాకులత కలుగునట్లు ప్రయత్నము చేయవలెను. మేము నమాజులు కూడ చేస్తాము, ప్రార్థనలు కూడ చేస్తాము, ఉపవాసములు కూడ యుంటాము. అల్లాహ్ తఆలా పుట్టించిన వరములను పొందుటకు ప్రయత్నించినచో ఇందులో తప్పుమేముందని కొందరు అనేవారు అనవచ్చును. ముందుగా ప్రార్థనలలో స్వచ్ఛత, అభిమానం ముఖ్యం. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా కూడ తెలిపెను. అనగా మీ ప్రార్థనలు స్వచ్ఛత, అభిమానంతో కూడినవై యుండవలెను. రెండవది దేవుని వరములతో ఇతరుల హక్కులను కూడ చెల్లించుటకు ప్రయత్నించవలెను. కాని మన వద్ద ఏమి జరుగుచున్నది?. దేశ ప్రాధాన మంత్రులు వివిధ దేశాలలో పర్యటించుటకై విమానాలకు తీసిపోనంతగా సంపధను తీసుకవెళ్ళుచున్నారు. ఎంతో విలువైన సామాగ్రితో పయనిస్తుంటారు. కొన్ని మిలియన్ డాలర్ల రూపాయాలు వారిపై ఖర్చు చేయబడుతుంది. కాని వారి దేశ పేద ప్రజల స్థితి ఎలా ఉండుననగా, చివరికి వారికి ఒక్క పూట కూడ తినడానికి తిండి దొరకని పరిస్థితి. ఇది అల్లాహ్ తాలా ఆదేశాలను తిరస్కరించడమగును.ొకవైపు అల్లాహ్ తాలా నామమును స్మరించుట, మరోవైపు అల్లాహ్ తాలా నామమును తీసుకొని అతని ఆదేశాలను తిరస్కరించడం వంటివి అతని శిక్షకు గురిచేయును. ఇది కేవలం ఆట, పాటలు అనబడును. బాహ్యమైన ఆట, పాటలు. బాహ్యమైన సౌందర్యము, గర్వము కోసం తమ సంపధను తప్పుడు మార్గాలలో ఖర్చు చేయడమవుతుంది.

ఇటువంటి వ్యక్తుల గురించే ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. "బాహ్య నమాజ్, ఉపవాసములో వినమ్రత, స్వచ్ఛత లేనిచో ఎలాంటి ప్రాముఖ్యత కలిగియుండదు."

( మల్ఫూజాత్ సంపూటి4, పుట 420, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

ఇటువంటి వ్యక్తుల నమాజుల గురించి అల్లాహ్ తఆలా ఇట్లనెను. فَوَيْلٌ لِّلْمُصَلِّينَ ( మావూన్: 5) అనగా ఇటువంటి ఆరాధకులు నాశనమగుగాక! మన ఆధ్యాత్మిక స్థితిని మెరుగు పరచునట్టి ప్రార్థనలు, కర్మలను అల్లాహ్ తఆలా మనతో ఆశించును. మనలో ఒక బాధ ఏర్పడునట్టుగా అతని దాసుల హక్కులను నెరవేర్చుటకు ప్రయత్నించవలెను. మనము ఎవరిపైన ఉపకారం చేయడం లేదు. ఇలాంటి ఆలోచనలు గల ప్రార్థనలే మనకు దేవుని అనుగ్రహమును కల్పించును. ఇలాంటి సంపధ కూడ దేవుని అనుగ్రహమును మనకు చేకూరునట్లు చేయును.

నేను ముందుగా తెల్పినట్లు ప్రాపంచిక సంపధను, ధనమును సంపాదించకూడదని అల్లాహ్ తఆలా అనలేదు. అల్లాహ్ తఆలా పుట్టించిన వరములు నిశ్చయముగా విశ్వాసులకు ధర్మబద్ధమే. కాని నిబంధన ఏమిటనగా ధర్మబద్ధముగా సంపాదించవలెను. అవి ధార్మిక మార్గములో, ప్రజల హక్కు చెల్లించు మార్గములో అవరోధము కలిగించకూడదు. ప్రార్థనలలో ఆటంకము కలిగించకూడదు.

ఒక సందర్భమున ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను నా సమాజము గురించి అన్నికంటే ఎక్కువ కలత చెందుచున్న విషయమేమనగా నా సమాజము కోరికలను అనుసరించుచు ప్రాపంచిక ఆశలకు సుదీర్ఘ ప్రణాళికలు రచించుటలో నిమగ్నమగును. ఆయా ఆశలను అనుసరించినందున అది సత్యము నుండి దూరమైపోవును. ప్రపంచము సంపాదించు ప్రణాళికలు పరలోకము నుండి దూరము చేయును. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ ప్రజలారా! ఈ ప్రపంచము ప్రయాణము మొదలు పెట్టెను. ప్రళయ దినము కూడ సంభవించుటకు సిద్ధముగా యున్నది. ఇరు వైపుల నుండి ప్రయాణము మొదలైనది. ప్రపంచము తన అంతిమముకు చేరుకొనుచున్నది. చివరికి ప్రళయ దినము తప్పక వచ్చును. అచట తప్పకుండా లెక్కలు జరుగును. దాని కోసం కూడ అన్ని సిద్ధం చేయబడినవి. మరల ఇట్లు తెల్పిరి: ఈ రెండింటికి కొందరు బానిసలు, కొందరు భక్తులు గలరు. ప్రపంచపు బానిసలు కొందరు గలరు, ప్రళయ దినపు ఆందోళనతో కొందరు గలరు. మీకు సాధ్యమైనచో ప్రాపంచిక దాసులు కాకుండా యుండుటకు తప్పక ప్రయత్నించుము. మీరిప్పుడు కర్మల స్థాయిలో యున్నారు. ఇంకా లెక్కించే సమయము రాలేదు. కాని రేపు మీరు పరలోక గృహములో యుందురు. అక్కడ ఎలాంటి కర్మలుండవు.

( బహారుల్ అన్వార్ హదీస్ 63, పుట 263-264, ప్రచురణ బేరూత్ 20008)

ఫలితములు లభించే కర్మలు ఈ లోకములోనే చేయగలరు. కనుక తమ కర్మలను సరిదిద్దుకొనుము.

ఈ ప్రపంచము కర్మల గృహము. ఈ ప్రపంచ కర్మలే పరలోకములో ఫలితము లేదా శిక్షకు కారణమగును. ఈ ప్రపంచ జీవితము కేవలము ఆటల పాటలు, వాంఛల పూర్తికి సాధనము మాత్రమేనని, ఒకరిపై మరొకరు తమ సంపధ ద్వార, తమ సంతానం ద్వార గర్వమును ప్రదర్శించడం తప్ప మరేమి లేదని తెల్పిన అల్లాహ్ తాలా ఆదేశాన్ని గుర్తించినచో మనము ఎంతటి అదృష్టవంతులము. వాటికి గల ప్రాముఖ్యత ఏమిటి?. ఎండిపోయిన గడ్డి పరక కన్న ఎక్కువ ప్రాముఖ్యత వాటికి లేదు. అది ఎండిపోయి ఉండును. రవ్వ వలే మారును. గాలి ఆ రవ్వను ఎగరేసుకొని పోవును. ముఖ్యమైనది కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని పొందడం. అందుకే సత్కార్యములను ఆచరింపుము, ఫలితముగా అల్లాహ్ తాలా ప్రీతి మీకు లభించును అనే విషయమును ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు విడమర్చి తెల్పిరి.

అది ఉత్తమ ఉద్ధేశము నుండి దూరము చేయును. అలంకరణ, పరస్పరము ఒకరితో నొకరు గర్వపడుట, ధనము, సంతానములో పోటీ పడుటకు ప్రయత్నించడమే. దాని ఉదాహరణ వర్షము వలన పండిన పంట వలే నున్నది. అది శీఘ్రగతిలో పెరిగి అవిశ్వాసులను సంతోషపెట్టును. తరువాత దానిని నీవు పసపుపచ్ఛగా అగునది చూచెదవు. తరువాత అది ముక్కలు ముక్కలుగా అయిపోవును. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు సత్కర్మలు చేయగలరని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ సూచించారు.

అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిం ఎల్లప్పుడు అల్లాహ్ ప్రీతి, సత్కర్మలను అన్వేషించేవారు. ఒక సారి ఒక వ్యక్తి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లు వేడుకొనెను. ఓ అల్లాహ్ ప్రవక్త! అల్లాహ్ తఆలా నన్ను ప్రేమించుటకు, ఇతర ప్రజలు కూడ నన్ను ఇష్టపడేందుకు నేను ఏ కర్మ చేయాలో చెప్పగలరు. బదులుగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ప్రపంచమును ఆశించకుము, కోరుకొనకుము. తద్వారా అల్లాహ్ తఆలా నిన్ను ప్రేమించును. ప్రజల ధనమును ఆశతో చూడకుము. తద్వారా ప్రజలు కూడ నిన్ను ఇష్టపడుదురు.

(సునన్ ఇబ్నే మాజా, కితాబు జహద్ హదీస్ సంఖ్య 4102)

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

ప్రపంచమును వీడుమనగా సమాజము నుండి దూరమై మానవుడు యుండుట కాదు. వివాహం చేసుకోక పోవడం, పిల్లల హక్కులను చెల్లించక పోవడం, భార్య హక్కులను చెల్లించకపోవడం, ఏ వ్యాపారము చేయుచున్నావో దానిని కూడ వదలివేయుమను, చేతులు కట్టుకొని కూర్చొనుము, ప్రపంచములో కష్టపడకుము, సాధువుగా మారుమని ఏ మాత్రం దీని అర్ధం కాదు. ఇస్లాం ఇలా ఆశించలేదు. మన ముందు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తమ ఆదర్శము గలదు. వారు వివాహము కూడ చేసుకున్నారు. వారు భార్యల హక్కులు కూడ చెల్లించారు. వారు సంతాన హక్కు కూడ చెల్లించారు. వారికి డబ్బు, ధనము కూడ లభించెను. మేకల మందలు కూడ లభించినవి, మరోక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు, ఎలాంటి ఆలోచన, బాధ లేకుండా వారు (స) అవిశ్వాసులకు కూడ పంచిపెట్టేవారు. ఫలితముగా వారు కూడ ఇస్లాంను స్వీకరించేవారు.

(సహీ ముస్లిం, కితాబుల్ ఫజాయిల్ హదీస్ సంఖ్య 6020)

కాని వారు (స) ఆయా వస్తువులన్ని యున్నప్పటికి వారు అల్లాహ్, దాసుల హక్కు చెల్లించారు. వారు ఈ వస్తువులను దాచిపెట్టుకోలేదు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నా పద్ధతిని అవలంభించుట మీ కొరకు అనివార్యము. సాధువు కాకూడదు. ప్రపంచములో ఉంటూ, ప్రపంచ సాధనాలు ఏకము చేసుకున్నను నేను అవలంభించిన ఈ విషయములను పాటించవలెను.

(సునన్ నిసాయి. కితాబు న్నిఖా, హదీస్ సంఖ్య 3219)

కనుక ప్రపంచము మన ఆరాధనలకు అడ్డంకిగా మారకూడదు, అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించుటకు ఆటంకము కలిగించకూడదని మనము అర్ధము చేసుకోవలెను. డబ్బు, ధనమును సంపాదించుటలో నిమగ్నమై మనము అల్లాహ్ తఆలా హక్కు చెల్లించుటలో విస్మరణకు గురి కాకూడదు. ఇతరుల ధనము, ఆస్తి పట్ల దురాశతో చూడకూడదు. ఎందుకనగా దురాశతో కలిగిన చూపు వల్లనే ఇతరులకు నష్టము కలిగించు ఆలోచన కలుగును. ప్రపంచములో గల పీడనము కూడ ఈ దురాశ వల్లనే తలెత్తును. పెద్ద పెద్ద దేశాలు చిన్న దేశాలపై ఎందుకు దురాశతో చూస్తున్నాయనగా వాటిని ఏదో ఒకరోజు తమ బానిస దేశముగా మార్చుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. వాటిని సంపధను దోచుకోవాలని చూస్తున్నాయి. వాటి వద్ద గల ప్రకృతి సిద్ధమైన వనరులను అనుభవించాలని చూస్తున్నాయి. అందుకే ఇతరుల సంపధపై కన్ను పడినచో ప్రపంచములో విపత్తు ఏర్పడును. అది వ్యక్తుల మధ్యనే గాని, లేక రాజ్యల మధ్యనే గాని. అందుకే మీరు పొదుపు పాటించాలని సూచించడం జరిగినది. ఇతరుల సంపధపై దురాశను కల్గి యుండకుము. మీ శక్తి సామర్థ్యాలను, తెలివి తేటలను ఉపయోగించుకొనుము. కష్టపడుము. మానవుడు కష్టపడి ధనమును సంపాధించుటకు ఎలాంటి ఆటంకము లేదు. నిబంధన ఏమిటనగా ఆ ధనము దేవుని హక్కులను, అతని దాసుల మక్కులను నెరవేర్చుటలో ఎలాంటి అవరోధమును సృష్టించకూడనిదై ఉండవలెను.

ప్రపంచమును ఆశించకూడదను విషయమును స్వయాన ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు స్పష్టపరచిరి. ఒక ధర్మబద్ధమైన దానిని తమ కొరకు నిషేధించుకొనుట, తమ ధనమును నాశనము చేసుకొనుట భక్తి లేదా ప్రపంచమును వీడుట కాదు. తమ డబ్బు కంటే ఎక్కువ అల్లాహ్ తఆలా కరుణ, అనుగ్రహము పట్ల అధిక నమ్మకము కలిగియుండుటయే భక్తి అనబడును. అల్లాహ్ తాలాపై పూర్తి విశ్వాసము కల్గి యుండవలెను. అతనిపైనే పూర్తి నమ్మకం ఏర్పడవలెను. ఒకవేళ ఏదేని సమయంలో మీకు ఏ విధమైన కష్టము వచ్చినచో దాని ప్రతి ఫలితము, దాని పుణ్యఫలముపై మీ దృష్టి యుండవలెను. కష్టాలను మీరు పుణ్యఫలపు మార్గముగా భావించుము.

( సునన్ ఇబ్నే మాజ, కితాబు జహద్ , హదీస్ సంఖ్య 4100)

మానవునిపై కష్టాలు వచ్చును. పరీక్షల సమయం వచ్చును. ఆ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

సమయంలో ఖర్చు అయ్యే ధనమును గూర్చి రోధించడం, బాధపడడం చేయకూడదు. బహుశా ఈ విధముగా అల్లాహ్ తాలా నన్ను పరీక్షిస్తున్నాడని, ఇందుకు కూడ నాకు పుణ్యము లభించునని గ్రహించుము. వాస్తవమేమనగా, ఈ ప్రాపంచిక సంపథ వలన ఏర్పడిన నష్టము మూలముగా మానవులో అన్యారాధన వాసన వచ్చునట్లుగా రోధించడం, బాధపడడం చేయకూడదు. ఎందరో వ్యాపారస్థులు తమ వ్యాపారంలో నష్టము వాటిల్లడంతో తమ వివేకంనే కోల్పువుచుంటారు. కొందరు ఏకముగా ఆత్మ హత్యలు చేసుకుంటారు. ఒకవేళ వారికి దేవునిపై నమ్మకం ఉన్నచో, పొదుపును పాటించినచో ఇలాంటి పరిస్థితులు వారికి ఎదురయ్యేవి కావు.

మనతో, విశ్వాసులతో, తమ సమాజముతో భక్తి, శ్రద్ధల, ప్రపంచమును వీడుట గురించి ఇటువంటి ప్రమాణములను వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆశించిరి. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించడం వలన అనేకమంది అహ్మదీయులు ప్రాపంచిక నష్టాలను లెక్కచేయకుండా ఉండు వివేకాన్ని అల్లాహ్ తాలా వారికి కల్పించాడు. ఇటువంటి పరిస్థితులలో అల్లాహ్ తఆలా వైపు మరింత ఎక్కువ మోకరిల్లుట ఉత్తమమని వారు భావింతురు. మనము ఇలాంటి ఎన్నో ఘటణలను చూస్తూనే ఉంటాము. పాకిస్తాన్‌లో కూడ ఎందరో అహ్మదీయుల లక్షలు, కోట్ల విలువ చేసే సంపథను వ్యతిరేకులు నాశనం చేశారు. కాల్చి బూడిద చేశారు. ఒక సందర్భమున పాకిస్తాన్‌కు చెందిన ఒక ప్రధాన మంత్రి అహ్మదీయుల చేతికి బిచ్చము ఎత్తుకొను పాత్రను ఇస్తానని, దాని ద్వారా వారు బిచ్చము ఎత్తుకొని జీవించుదురని ప్రగాల్భాలు పలుకెను. కాని అల్లాహ్ తఆలానే నమ్ముకునే అహ్మదీయులు ప్రభుత్వమును ఏమియును అడగలేదు, ఇతరులను కూడ అడగలేదు. అల్లాహ్ తఆలాను నమ్ముకున్నందున వేల, లక్షల వ్యాపారములు నాశనమైనప్పుడు అవి కోట్లలో చేతికి అందినవి.

ఈ ఉదాహరణలు అహ్మదీయుల విశ్వాసమును దృఢపరచడమే కాక తమ పరిస్థితుల వలన బయటకు వచ్చిన అహ్మదీయులకు, ఇతర దేశాలలో, అభివృద్ధి చెందుచున్న దేశాలలో స్థిరపడిన అహ్మదీయులకు మనము వలస వచ్చిన కూడ మనకు ఇంత సంవృద్ధిగా ధనము లభించినది కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహము వలనే అనే ఆలోచన కనువిప్పు కలిగించును. ఇవి కేవలం అల్లాహ్ తాలా అనుగ్రహం వలన లభించినచో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరిన శుభ పరినామము వలనే అయినచో ఈ విషయంలో మనము ఏనాడు గర్వమును ప్రదర్శించరాదు. డబ్బు, ధనము పట్ల ప్రాపంచికుల వలె మనము పడిపోకూడదు. దురాశతో మనము ఇతరుల డబ్బును చూడకూడదు. ధార్మికంగా మన కంటే ఉత్తమ స్థాయిలో యున్న వ్యక్తిని మాత్రమే మనము ఆశతో చూడవలెనను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము మనకు గుర్తుండవలెను. వారిని చూసి వారి వలే తయారు కావడం కోసం ప్రయత్నించవలెను. లేదా వారి కన్న ఉత్తములుగా మారుటకు ప్రయత్నించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భమున ఇట్లనిరి.“ ప్రాపంచిక పనులను అల్లాహ్ తఆలా ధర్మబద్ధము చేసెను. ఎందుకనగా ఆయా మార్గాల నుండి కూడ మనకు కష్టాలు ఎదరవ్వును. కాని ప్రతి వస్తువుకు ఒక పరిది ఉంటుంది. ధార్మిక మార్గములో మీకు సహకరించే విధముగా ప్రాపంచిక పనులను అవలంభించుము. అసలు ఉద్దేశము ధర్మమే కావలెను. (అనగా ధర్మము ఏనాడు కూడ రెండవ స్థానమునకు రాకూడదు. ప్రపంచమును సంపాదించుము, ప్రపంచముతో లబ్ది పొందుము. కాని అనుక్షణం అల్లాహ్ తఆలా భయము, దైవభీతియే మీకు గుర్తుండవలెను. ధార్మిక బోధన మీకు గుర్తుండవలెను.) ప్రాపంచిక పనులు చేయకూడదని మేము అనము. కాని రాత్రింబవళ్లు ప్రాపంచిక పనులు, కార్యములలోనే నిమగ్నమై అల్లాహ్ తఆలాకు ఇవ్వవలసిన సమయము కూడ ప్రపంచానికే ఇచ్చుట మంచిదికాదు. ఒకవేళ ఎవరైనా ఇలా చేసినచో అది వారికి దురదృష్టమును కల్గించును. వారి వాగ్దానాలు కేవలం మాటలకే పరిమితం కాకూడదు. మొత్తానికి తెల్పునదేమనగా సజీవులతో స్నేహం చేయుము. పలితముగా సజీవ దేవుని శక్తివంతమైన మహిమళలను చూడవచ్చును”

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 73, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

మరొక సందర్భములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: “మానవుడు ప్రపంచముతో ఎలాంటి సంబంధమును పెట్టుకోరాదని ఎవరు కూడ భావించరాదు. నా ఉద్దేశం ఇది కాదు. అంతకుమించి అల్లాహ్ తాలా ప్రాపంచిక కార్యకలాపాలలో నిమగ్నం కాకూడదని వారించడం లేదు. కాని ఇస్లాం ఒంటరి జీవితాన్ని నిషేదించినది. ఇది పిరికివారి చర్య. ఒక విశ్వాసికి ఎంత విశృత స్థాయిలో ప్రాపంచిక అనుబంధములు ఉండునో అంతే విశృత స్థాయిలో అతని వికాసం పెరుగుతుంది. ఎందుకనగా అతని ముఖ్యోద్ధేశం కేవలం ధర్మమే అయి ఉండును. ప్రపంచము, దాని సంపథ, గౌరవము అన్ని ధార్మికతకు బానిసలై యుండును. సత్యమేమనగా ప్రపంచమే ముఖ్యోద్ధేశము కాకూడదు. ప్రపంచ సాధనలో గల అంతర్యము కూడ ధార్మికమే కావలెను. ధార్మిక సేవకు అనుగుణముగా ఉండు మార్గముల ద్వారనే ప్రపంచమును సాధించవలెను. ఏ విధముగానైతే మానవుడు ఒక చోటు నుండి మరొక చోటు వెళ్ళుటకు వాహనమును, ఆహారమును వెంట తీసుకవెళ్ళునో అదే విధముగా మానవుడు ప్రపంచమును సాధించవలెను. అనగా వాహనము కేవలం గమ్యంను చేరుటకు ఉపయోగపడును. అంతేగాని వాహనం గాని, మార్గ మధ్యలో భుజించు ఆహారముగాని ప్రయాణికుని లక్ష్యము కాదు. కావున ప్రపంచమును కూడ ధర్మమునకు సేవకురాలిగా భావిస్తు సాధించవలెను.

మరల వారు ఈ అంశంను గూర్చి చర్చిస్తూ పవిత్ర ఖుర్ఆన్‌లోని ఈ దుఆను గూర్చి ఈ విధముగా తెల్పిరి: **రబ్బనా ఆతినా ఫిద్దునియా హసనతన్ వఫిల్ ఆఖిరతి హసనతన్** ( బఖ్రా: 202). అల్లాహ్ తాలా మనకు నేర్పించిన ఈ దుఆలో కూడ ప్రపంచమును ముందుగా ప్రస్తావించెను. అది ఎలాంటి ప్రపంచము?. **హసనతుద్దునియా**. ఈ ప్రపంచపు శ్రేష్ఠత. ఎలాంటి ప్రపంచమనగా పరలోకములో శ్రేష్ఠతను చేకూర్చు ప్రపంచము. ఈ దుఆ ద్వారా మనకు స్పష్టముగా తెలియునదేమనగా, విశ్వాసులు ప్రపంచ సాధనలో పరలోక శ్రేయస్సును దృష్టియందుంచుకోవాలి. అంతేగాకా

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### “అల్లాహ్ ప్రమాణము”

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

**హసనతుద్దునియా** అనే పదాలలో ఒక ముస్లింకు, ఒక విశ్వాసునికి ఈ ప్రపంచ సాధనలో కావలసిన అన్ని రకాల శ్రేష్టమైన మార్గాలను సూచించడం జరిగినది. మంచి, ఉత్తమములు చేకూరు ఎన్ని విధాలుగానైన ప్రపంచమును సాధించవచ్చును. ఇతరులకు నష్టము వాటిల్లు మార్గముల ద్వార ప్రపంచమును సాధించకూడదు. తమ వారిలో తల దించుకునే మార్గాల ద్వారా కూడ ప్రపంచమును సాధించరాదు. ఇలాంటి సంపధనయే నిశ్చయముగా పరలోక శ్రేష్ఠతకు నాంది పలుకును.

( మల్ఫూజాత్ సంపుటి 2, పుట 91-92. ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

మరల వారు నరమును గూర్చి, శిక్షను గూర్చి వివరించుతూ ఇట్లు తెల్పిరి: "నరకమనగా ఏమిటో తెలుసుకోవలెను? ఒక నరకం మరణం తరువాత బహిర్గతమవునని అల్లాహ్ తెలుపెను. రెండవది ఒకవేళ మన జీవితం దేవుని ప్రీతికనుగుణముగా లేనిచో అది నరకమై పోవును. ఇలాంటి వారి కష్టాలను, దు:ఖాలను దూరం చేయాలని అల్లాహ్ తాలా భావించడు. బాహ్య సంపధ, అధికారము, ధనము, గౌరవము, అధిక సంతానము ఒక వ్యక్తికి ఆనందమును, సంతృప్తిని, మనశ్శాంతిని చేకూర్చునని భావించకుము. వీటి వలన మనశ్శాంతి లభించదు, స్వర్గము ప్రాప్తించదు. అలా ఏనాడు కాదు. స్వర్గమును తలపించు ఆ అనుగ్రహములు, సంతృప్తి, మనశ్శాంతి పై విషయాల వలన లభించవు. అవి కేవలం దేవునిలో లీనమై అతని మార్గములో మరణించడం వలనే లభించును. వీటి కొరకు ప్రవక్తలు ప్రత్యేకించి ఇబ్రాహీం మరియు యాకూబ్ అలైహిముస్సలాములు **లా తమూతున్న ఇల్లా వఅంతుం ముస్లిమూన్** ( బఖ్రా: 133) అని వీలునామ చేసిరి. (దీని అర్థం కూడ ఇదియే. కాని మానవునికి ఈ విషయం తెలియదు. మరణించకపోవడం, సజీవంగా ఉండడం మానవుని చేతిలో లేదు. అనగా ఎల్లప్పుడు అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా జీవితమును కొనసాగించుము. పరలోకమును గూర్చి ఆలోచించుము) ప్రపాంచిక సుఖములు ఒక రకమైన దురాశను కల్గించి వాటి దాహంను పెంచును. **ఇస్తాస్కాకు** చెందిన రోగి వలే అతని దాహం తీరదు. చివరికి అతడు నాశనం చేయబడును. కావున ఇలాంటి తుచ్ఛమైన కోరికలను, ఆశలను ప్రేరేపించుట కూడ ఈ నరకాగ్ని పరిదికి చెందినవే. ఇవి మానవుని మనస్సుకు మనశాంతిని, సంతృప్తిని చేకూర్చలేవు. పైగా ఇవి మానవునిలో ఒక రకమైన ఆవేదనను,ఉద్రికతను చెలరేపును. అందుకే మానవుడు ధనము, సంపధ, భార్య, పిల్లలపై తన మరియు దేవుని మధ్యలో ఒక అడ్డు నిలుచునంత అతిగా ప్రేమను పెంచుకోవద్దు అనే విషయమును నా మిత్రులు తెలుసుకోవాలి. అందుకే ధనము, సంతాము ఒక పరీక్ష అని పేర్కొనడం జరిగినది. వీటి వలన కూడ మానవునికి ఒక రకమైన నరకం లభించును. వాటి నుండి మానవున్ని దూరం చేసినప్పుడు అధికముగా భయ కంపితుడగును. ఆందోళన చెందును. చివరికి ఈ ఆదేశము " **నారుల్లాయి ముఖదతుల్లతి తత్తలిఊ అలల్ అఫ్ఇదత్** " ( అల్ హుమజా: 7-8) మాట రూపకముగా కాకుండా, స్థిర రూపకముగా ఏర్పడును. కావున మానవుని హృదయమును కాల్చి బూడిద చేయు ఈ అగ్ని,కాలి బూడిదైన బోగ్గు కన్న అధికముగా నల్లగా చేయును. అంధాకారమును సృష్టించును. ఇది ఆ అన్యారాధుల ప్రేమవలెనే ఏర్పడును."

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 101-102, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

అల్లాహ్ తాలా పై కాకుండ మరెవరిపైన కూడ ప్రేమ ఉన్నచో అది కాల్చి బూడిద చేసి ఈ ప్రపంచములోనే నరకమును చూపించును.

అందుకే ఈ దేశాల సౌకర్యాలు, సౌలభ్యాలు మనలను అల్లాహ్ తాలా ఆరాధనల నుండి దూరం చేయునవి కాకూడదు. అతని హక్కులను చెల్లించుటలో నిర్లక్ష్యము చేయునవి కాకూడదు. మన ఉన్నత స్థితి, మన మెరుగైన ఆర్థిన పరిస్థితులు మన కన్న బలహీనముగా ఉన్న మన సోదరుని హక్కులను చెల్లించుటలో నిర్లక్ష్యము వహించునవి కాకూడదు. అదే విధముగా ఇస్లాంను వ్యాపింపజేయుటలో, ఇస్లాంను ప్రచారం చేయుటలో మనము మన బాధ్యతలను నెరవేర్చవలెను. మన బాధ్యతలను మనము మరచిపోరాదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరుటలో గల మన ఉద్దేశము కూడ అల్లాహ్ తాలా హక్కులను చెల్లించడంతో పాటు, అతని దాసుల హక్కులను, మరియు ప్రచార హక్కులను కూడ నెరవేర్చవలెను. ఇస్లాంను వ్యాపింపజేయు లక్ష్యమును పూర్తి చేయవలెను. మనము ఎల్లప్పుడు అల్లాహ్ ప్రీతిని ఆశించు వారలము అగునట్లు, ఈ మోసపూరిత ప్రపంచము మనపై ఎన్నడు ఆధిపత్యం చేయకూడనట్లు, మనము ఈ ప్రపంచ నరకము నుండి కాపాడబడునట్లు అల్లాహ్ తాలా మనలను తీర్చి దిద్దుగాకా! అల్లాహ్ తాలా ప్రీతి, అతని అనుగ్రహం మనకు ఈ ప్రపంచములోను మరియు పరలోకములోను స్వర్గమును ప్రాప్తించును గాకా! (ఆమీన్).

నేను ఇప్పుడు నమాజ్ తరువాత రెండు పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును. ఒకటి గౌ॥ బషారత్ అహ్మద్ తండ్రి గౌ॥ ముహమ్మద్ అబ్దుల్లాహ్ ఖాన్‌పూర్ జిల్లా రహీమ్ యార్ ఖాన్ గారిది. వీరు 3 మే తేదీన అమరులు చేయబడిరి. اناللهوانااليهراجعون- వారి వివరణ కొంత వరకు ఇలా గలదు. బషారత్ అహ్మద్ గారి గృహము ఖాన్పూర్‌లోని గ్రీన్ టౌన్‌లో గలదు. వారి గృహము నుండి నాలుగు కిలో మీటర్ల దూరంలో గల పెట్రోల్ పంపు ద్వారా వారు వ్యాపారం కొనసాగిస్తున్నారు. దిన చర్య ప్రకారం వీరు మే 3వ తేదిన కూడ రాత్రి 8 గంటలకు పెట్రోల్ పంపు నుండి మోటర్ సైకిల్ ద్వార ఇంటికి వస్తుండెను.వారు ఒక కిలో మీటర్ దూరమే మోటర్ సైకిల్ ద్వారా ప్రయాణం చేసిరి. ఇంతలోనే గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వారిని అడ్డుకొని వారిపై కాల్పులు జరుపగా, వారి కుడి చెవి క్రింది భాగము నుండి తూటాలు వెనుక భాగమునకు వెళ్ళినవి. ఫలితముగా వారు పరమపదించిరి. اناللهوانااليهراجعون- . 10 ని॥ల తరువాత వారి అల్లుడు కూడ పెట్రోల్ పంపు నుండి ఇంటికి బయలు దేరగా, మార్గ మధ్యలో ప్రజలు గుంపులుగా ఉండడంను చూసి వీరు కూడ నిలిచిపోయిరి. అక్కడ చూడగా వారి మామ గారు గాయపడి యుండిరి.వారు వెంటనే అంబూలెన్స్‌ను పిలిపించి హస్పటల్‌కు తీసుకవెళ్ళిరి, కాని అప్పటికే వారు మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించిరి. వారి అల్లుడు ముందుగా ఈ ఘటనను ప్రమాదంగా భావించెను. కాని రాత్రి వేళలో ఒక అహ్మది డాక్టర్ వారిని పరిశీలించి చూడగా వారి చెవి క్రింది భాగం నుండి తూట వెళ్ళినట్లు గమనించిరి.ఆ తరువాత పోలీస్‌లకు విషయమును తెలుపగా వారు పోస్ట్‌మార్టంకు దేహంను పంపిరి. మీరు అహ్మదీయులైనందుకే మీపై ఈ దాడి జరిగినదని కూడ పోలీసులు తెల్పిరి. ఆ తరువాత వారు ఘటన స్థలమునకు వెళ్ళి కొన్ని ఆధారములను కూడ సేకరించిరి. ఈ అమరుని భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తే గలదు. అల్లాహ్ తాలా ఈ అమరుని స్థాయిని పెంచుగాకా! వారి సంతానానికి కూడ అహ్మదియ్యత్‌తో సదా ముడిబడి యుండు అవకాశంను కల్పించుగాకా! (ఆమీన్).

రెండవది ప్రొఫెసర్ తాహిరహ్ పర్వీన్ మలిక్ గారిది. వీరు కీ॥శే॥ మలిక్ ముహమ్మద్ అబ్దుల్లాహ్ గారి కుమార్తె. పంజాబ్ విశ్వవిద్యాలయములో ప్రొఫెసర్‌గా పని చేయుచుండిరి. 17 ఏప్రిల్ తేదీన విశ్వవిద్యాలయములోని ఒక ఉద్యోగి కత్తితో దాడి చేయగా వీరు అమరులు అయినారు. اناللهوانااليهراجعون- అల్లాహ్ ఈ అమరురాలి స్థాయిని పెంచుగాకా, వారి కుమార్తేను జమాఅత్‌తో అనుసంధానము చేయు గాకా!. (ఆమీన్) ఈ రెండు జనాజ నమాజ్‌లను నేను చదువించెదను.






REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 08 JUN 2017 Issue No. 23

**EDITOR**
SYED RASOOL NIYAZ
**SUB EDITOR:**
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

**MANAGER**
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

ANNUAL SUBSCRIPTION:Rs.300/-

వివిధ దేశాలలో నివసిస్తున్న అహ్మదీయులందరు అహ్మదియ్యత్ యొక్క రాయభారులనే విషయమును ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. అంతరాత్మలో మార్పును సృష్టించు కోవలెను. ఒకవేళ మీ అంతరాత్మతో మార్పు కల్గనిచో మీలో మరియు ఇతరులలో ఎలాంటి వ్యత్యాసం ఉండదు. మీ అందరికి నా సలహా ఏమిటనగా ఒకవేళ మీరు ధార్మిక, ఆధ్యాత్మిక పరంగా అభివృద్ధి చెందాలని కోరుకున్నచో మీరు వర్తమాన ఖలీఫాతో స్వయంగా సంప్రదింపులు జరుపుతు ఉండవలెను. వర్తమాన ఖలీఫాతో అనుబంధమును పెంచుకొనుటకు ఎం.టి.ఏ ఒక అద్భుతమైన మార్గము.

మీ అందరికి నా సలహా ఏమిటనగా ఒకవేళ మీరు ధార్మిక, ఆధ్యాత్మిక పరంగా అభివృద్ధి చెందాలని కోరుకున్నచో మీరు ఈ ఆధ్యాత్మిక పరంపరను అంటిపెట్టుకొని యుండాలి. వర్తమాన ఖలీఫాతో స్వయంగా సంప్రదింపులు జరుపుతు ఉండవలెను. వారి పట్ల చూపవలసిన విధేయత ప్రమాణికములో కూడ వృద్ధి చెందవలెను. వర్తమాన ఖలీఫాతో అనుబంధమును పెంచుకొనుటకు ఎం.టి.ఏ ఒక అద్భుతమైన మార్గము. వర్తమాన ఖలీఫా గారి ప్రసంగాలను, ఉపన్యాసములను శ్రద్ధతో వినవలెను. వాటి వలన మీ ఆలోచన శక్తి, మీ విజ్ఞానం పెరుగును.

**సందేశము:** సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్,
**సందర్భము:** జల్సా సాలానా సురీనామ్ ( దక్షణ అమేరికా) ఆగష్టు 2016.

జమాఅత్ అహ్మదియ్యా సురీనామ్ తన 37వ వార్షిక జల్సాను 26,27,28 ఆగష్టు 2016 తేదిలలో నిర్వహించుకున్నది. ఈ జల్సాతో పాటు జమాఅత్ యొక్క 60 సం॥ ఆవిర్భావ దినోత్సహమును కూడ జరుకోవడం జరిగినది. ప్రారంభోత్సవ సమావేశంలోనే గౌ॥ రఫీ అహ్మద్ గారు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి సందేశమును చదువి వినిపించారు. గౌ॥ మఖ్సూద్ అహ్మద్ మన్సూర్ ముబల్లిఘ్ గ్యానా గారు **"ఇస్లాం యొక్క ప్రత్యేక విశిష్టలు"** అనే అంశంపై ఉపన్యసించిరి. అతిథులలో 5 గురు ఉపన్యాసకులు శ్రోతలనుద్దేశించి ప్రసంగించిరి. రెండవ రోజు నాటి సమావేశంలో రెండు ఉపన్యాసములు జరిగినవి. అదే విధముగా రక్షణ మంత్రి గౌ॥ మైక్ నూర్ సలీం గారి సందేశమును చదివి వినిపించడం జరిగినది. అదే విధముగా పార్లమెంట్ సభ్యులు మరియు అంతర్జాతియ్య ధార్మిక కౌన్సిల్ సభ్యులు, సురీనామ్ అధ్యక్షులు సభనుద్దేశించి ప్రసంగించిరి. మూడవ రోజు కూడ రెండు ఉపన్యాసములు జరిగినవి. వారితో పాటు ముగ్గురు బాలలు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రపై సంక్షిప్తముగా ఉపన్యసించిరి. ముఖ్య అతిథులు, పార్లమెంట్ సభ్యులు ప్రోఫేసర్ రియాజ్ నూర్ గారు ప్రత్యేక ప్రసంగం చేసిరి. అంతేగాకా వివిధ మస్జిద్‌ల ఇమాంలకు వారి అభిప్రాయమును వ్యక్తపర్చు అవకాశంను కూడ కల్పించడం జరిగినది. జల్సాలో పాల్గొన్న వారి సంఖ్య 500. అమెరికా, హాలెండ్, మరియు గ్యానా రాయభారుల నుండి అభినంధనలతో కూడిన లేఖలు వచ్చాయి. గ్యానాకు దౌత్య కార్యలయము నుండి ఇద్దరు ప్రతినిధులు కూడ జల్సాలో పాల్గొన్నారు. ఈజల్సాలో పాల్గొన్న వారి నుద్ధేశించి పంపిన సందేశమును 12 మే 2017 నాటి అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ సహకారంతో ప్రచురించడం జరుగుతుంది.

గౌ॥ శంషీర్ అలి షేక్ అలి బక్ష్ సురీనామ్ జమాఅత్ అధ్యక్షులు.

**అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతహు.**

మీకు జమాఅత్ అహ్మదియ్యా సురీనామ్ యొక్క వార్షిక సభను 26,27,28 ఆగష్టు 2016వ తేదిలలో జరుపుకొను అవకాశం లభించుచున్నది. అల్లాహ్ తాలా మీ ఈ జల్సాను అన్ని విధాలుగా శుభప్రధము చేయును గాకా!. దీని ఆధ్యాత్మిక శుభములనుండి ప్రయోజనం పొందు భాగ్యమును కూడ అనుగ్రహించు గాకా!. ఆమీన్ . అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను తన సంపూర్ణ మార్గదర్శకుని శిష్యరికంలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుక వచ్చిన ధర్మ శాస్త్రమును స్థిరపర్చేందుకు మరియు ప్రపంచ మంతట వ్యాపింప జేయుటకు ఈ కాలంలో అవతరింప జేసెను. అంతేగాకా వారి జమాఅత్‌లో పాల్గొను అదృష్టమును కూడ మీకు ఇవ్వడం జరిగినది. ఇది ఒక గౌరవం, ఒక గుర్తింపు. మీరు బైఅత్ సమయంలో ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చెదనని చేసిన ప్రతిజ్ఞను గుర్తు చేసుకుంటూ, దానిని కాపాడుకుంటు, తమలో ఆధ్యాత్మిక మార్పును కల్గించుకొవాలనే బాధ్యతను మీకు గుర్తు చేయుచున్నవి. అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పర్చుకొనుటలో కూడ ఉన్నత ప్రామాణికమును పాటించాలి. వివిధ దేశాలలో నివసిస్తున్న అహ్మదీయులందరు అహ్మదియ్యత్ యొక్క రాయభారులనే విషయమును ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ప్రపంచీకుల దృష్టి మొత్తం మీపైనే యున్నది. అల్లాహ్ తాలా ఆదేశాలను ఆచరించుటకు మీలో ఉన్నత ప్రామాణికము ఏర్పడినప్పుడే అల్లాహ్ తాలా ప్రీతిని పొందుచూ మరియు ఇతరులను అల్లాహ్ తాలాకు సామీప్యలను చేయు వాగ్దానంను నిజం చేసి చూపిన వారగుదురు. సయద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

"మన జమాఅత్ సభ్యులు కేవలం పదాలకే పరిమితమై యుండకుండా బైఅత్ ఉద్ధేశమును పూర్తి చేయు వారలై ఉండవలెను. అంతరాత్మలో మార్పును సృష్టించు కోవలెను. కేవలం మీరు విధి విధానాలతో దేవుని సంతోష పర్చలేరు. ఒకవేళ మీ అంతరాత్మతో మార్పు కల్గనిచో మీలో మరియు ఇతరులలో ఎలాంటి వ్యత్యాసం ఉండదు." ( మల్ఫూజాత్ , సంపుటి 8, పుట 188)

మరొక సందర్భములో హుజూర్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

"అల్లాహ్ తాలా ఈ పరంపరను స్థిరపర్చెను.......ఈ పరంపర వలన అల్లాహ్ లక్ష్యమేమనగా ఈ జమాఅత్ సహాబాల జమాఅత్ వలె సిద్ధం కావలెను. ..... ఈ పరంపరలో ప్రవేశం పొందినవారు **వ ఆఖరీన మిన్‌హుం** లో ప్రవేశం పొందిన వారగుదురు. అందుకే వారందరు అసత్య కర్మల వస్త్రములను విడిచి వేయవలెను. తమ శ్రద్ధనంతయు కేవలం అల్లాహ్‌వైపే కేంద్రికరించవలెను..... ప్రవక్తలందరి అవతరణ యొక్క సామూహిక లక్ష్యము కూడ అల్లాహ్ యొక్క స్వచ్ఛమైన ప్రేమాభిమానాలను ప్రజల హృదయాలలో స్థిరపర్చడం. మానవ సమాజంపు మరియు సోదరుల హక్కులను నేరవేర్చుటలో ఒక రకమైన ప్రేమను కల్గించడమే."

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 94,95)

అందుకే మీలో ప్రతి అహ్మది తమలో ఒక ఆధ్యాత్మిక మార్పును కల్గించుకొని ప్రపంచీకుల కొరకు ఒక ఉదాహరణగా నిలువలెను. మీ అందరిని అతడు ఖిలాఫతే అహ్మదియ్యా అనే ఒక దండలో ప్రోగు చేసి అల్లాహ్ ఎంతో ఉపకారం చేసాడు. దాని ద్వారనే తన ప్రీతిని అనుగ్రహించుటకు కావలసిన మార్గములను కూడ అతడు తెరిచెను. మీ అందరికి నా సలహా ఏమిటనగా ఒకవేళ మీరు ధార్మిక, ఆధ్యాత్మిక పరంగా అభివృద్ధి చెందాలని కోరుకున్నచో మీరు ఈ ఆధ్యాత్మిక పరంపరను అంటిపెట్టుకొని యుండాలి. వర్తమాన ఖలీఫాతో స్వయంగా సంప్రదింపులు జరుపుతు ఉండవలెను. వారి పట్ల చూపవలసిన విధేయత ప్రమాణికములో కూడ వృద్ధి చెందవలెను. వర్తమాన ఖలీఫాతో అనుబంధమును పెంచుకొనుటకు ఎం.టి.ఏ ఒక అద్భుతమైన మార్గము. దీని ద్వారా పూర్తి స్థాయిలో ప్రయోజనం పొందుటకు ప్రయత్నించుము. వర్తమాన ఖలీఫా గారి ప్రసంగాలను, ఉపన్యాసములను శ్రద్ధతో వినవలెను. వాటి వలన మీ ఆలోచన శక్తి, మీ విజ్ఞానం పెరుగును. అల్లాహ్ తాలా మీ జమాఅత్‌కు చెందిన అహ్మదీయులందరికి ఇస్లాం మరియు అహ్మదియ్యత్ యొక్క స్వచ్ఛమైన బోధనలకు ఉదాహారణగా నిలుచు భాగ్యమును కల్పించుగాకా! అల్లాహ్ తాలా మీ అందరి సహాయకుడు, సంరక్షకుగా నిలుచుగాకా!. (ఆమీన్)

వస్సలాము.
మిర్జా మస్రూర్ అహ్మద్.
ఐదవ ఉత్తరాధికారి.

**ప్రతి అహ్మదీయుని గృహము, గృహస్థులందరు కలసికట్టుగా ప్రతి వారం ఎం.టి.ఏ ద్వారా జుమా ప్రసంగము తప్పక ఆలకించవలెను. అంతేగాకుండా ప్రతి రోజు చివరికి ఒక గంట సమయమైన ఎం.టి.ఏ లో ప్రసారమయ్యే ఇతర కార్యక్రమాలను తిలకించవలెను.**

"అల్లాహ్ తాలా మనకు ఎం.టి.ఏ ను అనుగ్రహించెను. అల్లాహ్ తాలా మన జమాఅత్ ధార్మిక, విజ్ఞాన కార్యక్రమాలను వీక్షించడం కోసం ఇతర వెబ్‌సైట్‌లను కూడ అందించెను. మనము వీటివపు అధిక శ్రద్ధను కనబర్చినప్పుడే మనలో వీటిపై ఆసక్తి ఏర్పడుతుంది. ఫలితముగా మనము అల్లాహ్‌కు సమీపముగా, షైతాన్‌కు దూరముగా వెళ్ళగలము....... కాని అహ్మదీయులు బాధ్యతగా భావించుకోవలసిన విషయమేమనగా,ప్రతి అహ్మదీయుని గృహము, గృహస్థులందరు కలసికట్టుగా ప్రతి వారం ఎం.టి.ఏ ద్వారా జుమా ప్రసంగము తప్పక ఆలకించవలెను. అంతేగాకుండా ప్రతి రోజు చివరికి ఒక గంట సమయమైన ఎం.టి.ఏ లో ప్రసారమయ్యే ఇతర కార్యక్రమాలను తిలకించవలెను. ఏ గృహస్థులు ఈ ప్రణాళికను అనుసరిస్తున్నారో వారి గృహాలలో అల్లాహ్ తాలా అనుగ్రహముల వర్షించుచున్నాయి. ఫలితముగా కుటుంబసభ్యులందరు ధార్మికము వైపు అడుగిడుచున్నారు." (జుమా ప్రసంగం 20 మే 2016)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz